# పిరికివెధవ

శ్రీ గోసుమ్

రంగయ్యపుట్టాడు పెరిగాడు రేపుచావబోతున్నాడు. అంతే అతని సౌరభ్యం, సోరస్యం. ఆ భగవంతుడు రోజుకుని, గింజుకుని. ఒక అమూల్యరత్నాన్ని ప్రసాదించాడు ప్రపంచానికి

"ఆహా! ఏమి అందమమ్మా పిల్లాడిది! కళ్లగుడ్డిగానీ కొంచెం లేకపోతే నవమన్మధుడుగాదూ నవమన్మధుడు!"

ఏనాడైతే అతడీ ప్రపంచానికొచ్చాడో తన తల్లిదండ్రుల జబ్బపుష్టిచేతా, ఘుత్సాహంచేతా ఆనాడే తనజీవితాన్ని స్వర్ణాక్షరాల్తో లిఖించుకున్నాడు తన ముద్దు గుడ్డిమొఖంచేత పసిపిల్లాడిదగ్గిర్నించీ మెటికలూ, ఛటికలూ ఫలాహారంచేసేవాడు.

ఏడిస్తే వూఏడిస్తే వోదార్చే వెధవెవ్వడు? అందరు పిల్లలూఏడిస్తే 'చళ్ళ్‌హోయీ' అంటారు తనేదేస్తే 'బండాభాయీ' అంటారు "అమ్మా ఏం కళ్ళుమా? పద్మనేత్రాల్లాగా వున్నయ్యి!"

అమ్మ ఎంతదుఃఖించేదో అప్పుడు! కుళ్ళికుళ్ళిఏడుస్తూ నాన్నని తిట్టుకునేదిగావును నాన్నకూడా అమ్మనీ దీనికంతామూల కారణం భంగవంతుడ్ని తిట్టూవుండేవుంటాడు

పదేళ్ళుండగా గావును అతడు రైలుకిందపడి కాళ్లు విరగ్గొట్టుకున్నాడు దీనిక్కూడా పప్రంచం వేలెట్టిచూపింది భగవంతుడు ఆడుకుంటూ ఆడుకుంటూ విసిరిన యీ రాయి ప్రపంచంలో ఆటవస్తువైయింది దీనిలో మార్దవానికేమీ స్థానంలేదు మొదల్నించీ చివ్వరివరకూ బండతో అది తయారైంది అదే రైలుకిందబడి కాళ్లు విరగొట్టుకుంది

మాట్టాడితే 'నీ ఖర్మరా వెధవా' అంటారు జనం ఖర్మా? ఏమిటిఖర్మ! నామొహం వాళ్ళమొహమూను!

ఏడీ వాడు? నాతండ్రి నీతండ్రి అని మూలకూచుని ఖబుర్లు చెపుతారే ఏడీవాడు? ఆ బటాచోరుకుంక. ఛంపేస్తాను దేవుడే కనబడితే ఏడీ?"

ఎన్ని సార్లనుకున్నాడో జీవితంలో యీముక్కలు! పిడికిటి ఘట్టిగాబిగించి బాధతో పరిగెత్తేవాడతను.

"అడ్డంలేవండి తన్నేస్తాను ఆ దేవుణ్ణి చంపేస్తాను ఆ లక్ష్మీకని!"

ఏడీ? అతడే కనబళ్ళేదు మళ్ళా లోపల అంతరాత్మ గుబగుబలాడి "పిచ్చిముండాకొడకా! రాత్రీపగలూ చూళ్లేవు నీకు దేవుడు కనిబించాలీ అని దభాయిస్తుంది అతనిఒళ్లంతా హ్యూమిరియేషన్‌తో కుంగిపోతూంది ఆ బాధలో కళ్ళెంబటి నీళ్ళు కార్తయ్యి. మొహం సిగ్గుతో ఎర్రబడ్తుంది తన అల్పత్వం నీచత్వం అసహాయత్వం స్ఫురిస్తయ్యి.

యిహ ఏడుస్తాడు

"అద్బా భగవంతుడా! నేనేం పాపం చేశాను తండ్రీ కళ్ళు కనబడకుండా కాళ్ళునడవకుండా కుళ్ళిపోటానికి. చంపెయ్యిలేవాతండ్రీ! ఏ అడవిలోనన్నా చెట్టుగానో పుట్టగానో పెద్దపులిగానో సృష్టించరాదా నన్ను కన్న కొడుకుని నవ్వపాలుచేస్తావా?"

అజ్ఞానంలో తిట్టినందుకు పరిహారం ఫదిపార్లు "తండ్రీ, తండ్రీ" అని కలవరించుకుంటాడు కనీళ్లుతుడుచుకుని దేముడు క్షమించినట్టు ఫీలవుతాడు

ఏడీ ఆదేవుడు? నవ్వినట్టే మనోవీధిలో మాయమౌతాడు. . క్షుద్రబాధ వెక్కిరిస్తుంది పెద్దలు తరచుగా రిఫర్‌చేసే ఆఖర్మఫలం పసిపట్టి వెంటాడ్తున్నదిగావును! విచారించాడు ఏం అపకారం చేసానని దేవుడీశిక్షవిధించాడు? కిందటిజన్మలో నాస్తికుడై పుస్తకాలు చదివి దేవుణ్ణితిట్టి ఆఖరికి చచ్చేటప్పుడుకూడా 'ఛా, దేవుడేమిటి దయ్యమేమిటి, ఆత్మ నిగ్రహంలోవుంటుంది మజాఖా!' అన్నాడా? లేక కుంటివాళ్ళనీ గుడ్డివాళ్ళనీ పళ్ళూడేట్టు వెక్కిరిచ్చాడా!

పూర్వస్మృతి కాల్చేస్తోంది. అబ్బ ఏంపాపం యీసంఘానిది! తల్లికా తండ్రికేహాకుండా కంపుకొట్టించిన పాపం ఎన్నిపాళ్ళో!

అన్నంతినేప్పుడూ స్నానంచేసేప్పుడూ ఆటలాడేప్పుడూ తన్ని ఏడిపిచ్చేవాళ్లు మనుషులు స్నేహితులు 'గుడ్డిముండాకొడుకా' కుంటిముండాకొడకా మాట్టాడ్తావుట్రా" తండ్రీ యిదేమాట స్నేహితులూ యిదేమాట! పప్రంచమంత్తా యిదేమాట వాళ్ళకి జ్ఞానంలేదు, నీతిలేదు, నియమంలేదు. యీవరసని ఏడిపించటమే వాళ్ళవిధీ, కర్తవ్యం

'నాన్నా'

తండ్రిని పిల్చేవాడు ఎంతో ఆప్యాయంగా బైటఅనుభవించిన కష్టాలన్నీ కక్కి తండ్రి సహకారాన్నీ సానుభూతినీ చూరగొందామని చేసే ప్రయత్నం!

"కుంటివెధవా!"

యివి గ్రీటింగువర్డ్సు! యీప్రపంచం అంతా, 'ధూర్త'ని ఖాండ్రించి వుమ్మేశినా ఆజ్ఞ తిరస్కరించకూడదని శాసి ఆ ప్రేమికుడి ధయాధర్మాలివి పితృవాక్పరిపాలన అని పెట్టే మానవులే దానికి విరుగుడుగూడా తయార్చేసి దాఁరా తండ్రి హృదయంలో?

గబగబవొచ్చి బురదలో కూలబడేవాడు రంగయ్య! బోరున ఏడ్చేవాడు తండ్రికి కొట్టమూ, ప్రజలికి తిట్టమూ ఎలాగో తనకి ఏడవటమూ అలాగేనని తెలుసుకున్నాడు. అమ్మచచ్చిన బతుకు ఆఖరికి మాలమాదిగా—పప్రంచంలో అధమస్థపు వెధవకైనా— ఫెడీల్‌న చెంపలు వాయించుకున్నాడు

యింతలోకీ చీకటిపడ్తుంది. పగలు గేదలుతొక్కే ఆ పరమ పావనమైన బురదలో జుట్టు పీక్కునేవాడు అతను. కత్తేవుంటే నూరుమందిని చంపేవాణ్ణిగాదల్నానుకునేవాడు చాలాసార్లు

"రంగయ్యా"

ఆప్తప్రాణం ఓటి పల్కరించేది ఆమె భవాని అమ్మకూడా తికివుంటే యిలా పిల్చేదిగావును! బురదకీ, చలికీ గేదలకీ పెద్ద పుల్లకీ వొడిలేస్తుందా అమ్మ?

"ఎవరది చంపేస్తాను!!" ఘట్టిగా వురుములాగా అనేవాడు వరన్నా దొంగముండాకొడుకు, కేసు ఋజువై పురిశిక్షవేస్తే కన్నా పట్టిగా!

ఆమె జడుసుకోదు యీసమయాల్లో! మళ్ళీ బిక్కమొహం పెట్టి "రంగయ్యా " అంటుంది

యీచిన్నప్రాణాన్ని మానవుల్లోంచి తీసేవొచ్చును యిదే శ్చయించుకుంటాడు రంగయ్యా! లేచి కుంటుతూ దొవతడు ముకుని ఆమెని యింటికి సాగనంపి వస్తాడు

*　　　　*　　　　*

వారిద్దరిస్నేహమూ మెల్లిగా ఎక్కువైంది అదికూడా భగవంతుడేచేసింది పూర్వజన్మకు సంబంధించిన అంతరార్ధం కాస్తన్నా వుండకుండా వుండదని భవాని అనుమానం

ఓరోజున రంగయ్యకు వింతబుద్ధిపుట్టింది. భవానీని పెళ్ళి చేసుకుంటే? ఏమౌతుందో ఎలాఅవుతుందో తోచలేదు. కనీసం అది ఫెళఫెళమని వురుములు మోగిస్తుందో లేక మార్దవంగా పూలు పూయించి కాయలుకాయిస్తుందో అతనికి అర్ధమవ్వలేదు

అడిగేద్దా మనుకున్నాడు.

భవాని యింటోలేదు చెరువుకట్టమీద కూచుని నీళ్ళలో గెడ్డలేస్తున్నది

సూర్యుడు ఎర్రగా ప్రకాసిస్తూవుంటాడని వూహించుకున్నాడు రంగయ్య పక్షులు కిలకిలాతిరుగుతూ వుంటయిగామాలు? మధ్య మధ్య అడ్డంమబ్బులు యిది ఆకవులు వర్ణించిన పవిత్రమైన తన కళ ఎడని సంధ్యాకాలం.

ని వెంటనే 'నాకోకధ చెప్పు'మన్నది మామూలుగా.

"నాబొంద, ఏంకధా?"

"ఏమిటో కధ!"

ఆలోచించి మొదలెట్టాడు "అనగనగా ఓ వూళ్ళో ఓ మొద్దబ్బాయివున్నాడు. వాడు గ్రుడ్డివాడు కుంటివాడు. వాడికీ ప్రపంచంలో తండ్రినే ఓ రాక్షసుడుమాత్రం మిగిలాడు మిగిలినవన్నీ నశించినయి నాన్న రోజూ వీపు చిట్లగొట్టేవాడు. స్నేహితులు బూ ఎలు తిట్టేవారు.

"పాపం!!" భవానిఅంది

"అతడు నిరాశచెందాడు ప్రపంచంలో ఏడుపుతప్ప ఏమీ లేదని గ్రహించాడు. యిహ ఏమీచెయ్యలేకా "

"ఊ చెయ్యలేక?"

"చెయ్యలేక యింకేవుంది బావిలోపడ్డాడు చచ్చాడు అంతే" భవాని అన్యమనస్కంగావుంది. వోళ్ళు విరుచుకుంటూ ఏవిటోఎత్తుకుంది

"రంగయ్యా "

"ఓయ్ "

'మరే యివ్వాళే "

"ఊ"

"యివ్వాళపాడాను హార్మణీతో."

రంగయ్య మాట్లాళ్ళేడు

"ఎందుకను కున్నావ్?"

"ఏమిటో!"

"మరే నాకిహ పెళ్ళిచేస్తార్టలే అయిపోయిందిట అప్పుడే అవతలివ్యవహారం?" రంగయ్య వొళ్ళు ఝల్లుమంది మాట్టాట్టానికీ వుంటానికీ సిగ్గుపడ్డాడు. భవానికూడా ఆ మనుషుల్లో చేరిందను కున్నాడు ఎందుకో గుండెకొట్టుకొంటోంది గభగభా?

అతని దేహం రెండుగా మారినట్టవుపించి దార్లో 'హబ్బా!' అని మళ్ళీ జుట్టుపీక్కున్నాడు మొహంరక్కుని చేతులు పిసుక్కున్నాడు

"భగవంతుడా నా యిష్టప్రకారం ఒక్ఖటికూడా జరగదా ప్రపంచంలో ఒక్ఖటికూడా!!"

జాలిగా యింటికొచ్చి 'నానా' అన్నాడు

నాన్న గ్రీట్ చేశాడు కుర్రాణ్ణి మామూలుగా

"ఆకలి నాన్నా!"

"యింతేగదా! మరేంచావవులే "

అతడు తండ్రిఅన్నది ఎన్నిగుండెలు పెట్టుకునో యీ సంఘం? నాన్న సణుక్కున్నాడు

"బుర్రలేదు చదువులేదు. సంధ్యలేదు. ముక్కుచెవులూ వున్నా అవి లాభంలేదు నోరుమాత్రంవుంది చెడతింటానికి"

కుర్రావాడి సహనశక్తి యీవరకే మీరింది బూతులు తిట్టాడు కొడుకు వాతలుపెట్టాడు తండ్రి వొచ్చి తమాషాచూసిన జనం ఆనందించారు.

"వెళ్ళిపో దరిద్రప్పీనుగా. పోయి చావు ఎందులోన్నాపడి!" రంగయ్య "వెళ్తాను జ్ఞాపకంపెట్టుకోండి నేనుమాత్రం జంతువుని గాదు" యిలాగని బైటపడ్డాడు 'శాస్తిఅయింద'న్నారు జనం.

వాళ్ళు పిరికివెధవ మళ్ళీవొచ్చి "నాన్నా పాపిష్టివెధవను తెలీక వాగాను క్షమించకపోతే కాళ్ళువదల్ను" యీ దోరణిలో అంటాడనుకున్నారు

"ఎబ్బే! ఎక్కడికెళ్తాడూవెధవ? ఆచెరువుకట్టా కాలవకట్టా —కొంసేపట్లో కాళ్ళమీదవాలడూ?" తండ్రిని వోదార్చిన విధానం వాళ్ల ఆటవస్తువ చేజారిందని కొందరు చాలావిచారించారు ఎక్కడో ఏ హిమవత్పర్వతాల మీదనో, రైళ్ళలోనో బిచ్చం అడుక్కుంటూ తమకుకనబడి 'బాబూకానీ' అనకపోతాడా అని అంచనావేశారు

'వాడికేమిటో కుంటీగుడ్డీ ఓహ్ వాడి భుక్తి గడుస్తుంది. భగవంతుడు వెధవకు మార్గంచూపించక పోతాడా ఏమిటి?' అనుకున్నారు లోపలకొందరు

రంగయ్య తిన్నగా కాలవకట్టుకెళ్ళాడు భవానీని చూడతల్చుకోలేదు ఆమెకూడా తన్ను తిరస్కరించిందిగదూ? బాగుంది. పెళ్ళి చేసుకుని ఆభవాని కాపరానికెళ్తే మొగడు దాన్ని దగ్గరికితీసుకుంటాడు ముద్దు పెట్టుకుంటాడు, దగ్గరగా వొత్తుకుంటాడు. వాళ్ళిదరూ ఘట్టిగాకావలించుకునీ మరితనకో

చలికెరటం గజగజా వొణికించింది. దీన్నే పెద్దలు కామమంటారుగావును. యింగ్లీషువాళ్లు 'Love Thoughts' నాజ్జుగ్గా అంటారు అవిగో అవ్విప్రవేశించినయ్ రంగయ్యలో మొట్టమొదటిసారీ చిట్టచివరిసారీ! ప్రేమికుల్నీ ప్రియుళ్ళనీగురించి గుడ్డికళ్ళతో అతడు ఘంటసేపు వాదించుకున్నాడు కట్టమీద,

బాఘా చీకటిపడింది రంగయ్య కట్టమీదనడస్తున్నాడు. అతన్లో ఓవిపరీతవాంఛ బయిల్దేరింది దాన్ని బాగా వృద్ధిచేసుకోవాలని సంకల్పించుకొన్నాడు. అప్పటికి ఆత్మధైర్యం మనోదౌర్బల్యాన్ని పారదోలింది గాడాంధకారం చీకటి సంఘమే అతణ్ణి పిరికివాడంది అదే అతణ్ణి తిట్టితిట్టి దవడలు నెప్పెట్టి అతణ్ణి గుండెలేనివాణ్ణిగా చేసింది అతడు తన్ను తిట్టుకున్నాడు సంఘాన్ని తిట్టలేదు గింజుకున్నాడు తండ్రినియీడవలేదు యీసడించలేదు. ఖర్మ అని తను పుట్టినప్పట్నించీ గోలపెడ్తున్నారే అదే తన్నల్లా పుట్టించింది అలా పెంచింది. అదేయింటోంచి వెళ్ళగొట్టించింది వీపుమీద వొడ్డించింది అదేచేసింది

ఎవడికోసం యీవిమర్శన? చచ్చాడని గోలపెడ్తారుగావును జనం! బతికితే బతికాడనీ, పుడ్తే పుట్టాడనీ, చస్తే చచ్చాడనీ ప్రంపంచాని కదేగాపని!

అతడు మానవుణ్ణి శపించాడు సాధించిచూస్తానని తిట్టుకున్నాడు కాళ్ళుపీక్కున్నాడు, తలబాదుకున్నాడు పిచ్చిప్రాణం చచ్చి సాధించగలదా?

నడుస్తున్నాడు కుంటుతో! ఆడుకున్న ప్రదేశాలు దాటిపోతున్నై! అక్కడే ఎగిరాడు పాడాడు అక్కడే అర్పిస్తున్నాడు తిట్టుకునేవాళ్ళకూ మొహాన్ని చిర్రున చీదేవాళ్ళకూ! జీవితంలో మదరక్షణం అంటూ ఎరగడు. తను అనుకున్నది. జరగ్గా అతడు వినలేదు వాసన చూళ్లేదు. "ఎం? ఎందకు చూడాలి? మీ సుఖాల్ని సృష్టించింది గుడ్డివాళ్ళకూ కుంటివాళ్ళకూ బటాచోరు వెధవలకూనా? మా అవసరాలూ ఆశయాలూ వాళ్ళకెందుకూ?" సంఘం అంటుంది కులుకుతుంది తెలివిగా అక్రమాల్ని చూసుకు మురిసిపోయి మూర్ఛపోయింది.

ధభేలమన్నది నీళ్ళల్లో! మామూలు సంగతి. రంగయ్య కాల్జారి నీళ్ళల్లో పడ్డాడు. ఛస్తాడు అంతేగా ?

'ఏమిటీ' అంటుంది రేపు సంఘం

దానికి దయలేదు మామూలుగా అడుగుతుంది

'ఫలానావాడు చచ్చాడు'!

'హుష్, యింతేనా?' ఎస్ప్లమేషను !

బాబూ! దీనికి మేఘాలు గంభీర గర్జనలు చెయ్యఖ్ఖర్లేదు వార్తాపత్రికలూ రేడయోలూ గోలచెయ్యఖ్ఖర్లేదు మనుషులు ముక్కుమీద వేలేసుకోఖ్ఖర్లేదు కలవరించి 'నాయినా పోయినావా బాబూ అయ్యో' అని భయపడఖ్ఖర్లేదు ఒక్క నిట్టూర్పు చాలు ఒక్క సానుభూతివాక్యం చాలు ఆత్మని సంతోషింపచెయ్యడానికి,

ఈ సంఘాన్ని రాక్షసి చేసిందా సంఘమేనా ఏమిటి ?

---

# దయ్యం !

శ్రీ ఈశ్వరరావు

అప్పుడే సినిమా పూర్తిఅయింది ఎలక్ట్రిక్‌బల్బుల వెలుతుర్లో వెళ్తున్నాను, వొంటరిగా

అడుగుల చప్పుడు!

ఏదో వెంబడిస్తున్నట్టుంది కాదు నిజంగా వెంబడిస్తోంది వెనక్కుతిరిగి చూడటానికి భయమేసింది. సాగిపోతునే వున్నాను గుండెనిబ్బరంతో

పకపకనవ్వు!

దయ్యం! స్థిరపడిపోయింది, మనస్సుకు గుండె దిగజారసాగింది కాళ్ళు తడబడుతున్నాయ్

గభీలున చేతులు నా వీపుమీద పడ్డాయ్! అ‌ా ___ భించిపోయాను ఈప్రాణానికి అంత్యఘడియలు కాబోలు!

"ఏమిటాముసుగు? తియ్!" పతిగొంతుకే!....ఆఁహా . వాని గొంతుకతో మాట్లాడుతోంది దయ్యం!

ఎదుటనిల్చాడు, పతి

కాని, గుండె దడ తగ్గిందికాదు!

ప్చ్ ! ఇంతేనా అనుకున్నాను, ఆశ్చర్యంగా దూషించుకొన్నాను, పిరికితనాన్ని

---